31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

ఆదివారం 14 జూన్ 2026 పేజీలు : 8

## బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**◆బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 13 :** జగిత్యాల పట్టణానికి చెందిన రాచర్ల గంగాధర్ ఇళ్లు అగ్ని ప్రమాదంతో కాలిపోగా, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన జగిత్యాల పట్టణంలోని 40 వ వార్డులో రాచర్ల గంగాధర్ ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదానికి గురి కావడంతో కాలిపోయిన ఇంటిని టి.జీవన్రెడ్డి పరిశీలించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధితో జీవనం పొందే గంగాధర్ కుట్టుమిషన్ల మరమ్మతులు చేయడం,బట్టలు కుడుతూ 2లో



## ప్రజాసంక్షేమం కోసం

# ప్రభుత్వం పనిచేస్తుంది





**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**-రూ .70 కోట్ల నిధులతో గూడెం దేవాలయ పునరుద్ధరణ పనులకు శ్రీకారం**

**చురకలు ప్రతిని, మంచిర్యాల, జూన్ 13 :** ప్రజల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నాయి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం రూ 70 కోట్ల నిధులతో మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలో గల గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర షెడ్యూలు తెగలు, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రవాణా, వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ దండే విఠల్, మంచిర్యాల, భూపాలపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గండ్ర సత్యనారాయణ, మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, మంచిర్యాల, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు ధరణి మధుకర్, మహంకాళి స్వామి లతో కలిసి లాంఛనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం రూ 2 వేల 216 కోట్ల రూపాయలను వెచ్చిస్తోందన్నారు. సరస్వతీ పుష్కరాలను విజయవంతంగా నిర్వహించిందని, -2లో



### ప్రజలకు అందుబాటులో ఉంటూ

## మెరుగైన సేవలు అందించాలి

**◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి, ధర్మపురి, జూన్ 13 :** పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మరింత మెరుగైన సేవలు అందించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లాలో పోలీసింగ్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే దిశగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ధర్మపురి పోలీస్ స్టేషన్తో పాటు ధర్మపురి సర్కిల్ కార్యాలయాన్ని శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్లోని రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, సిబ్బంది పనితీరు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సర్కిల్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలని సీఐకి సూచించారు. కమ్యూనిటీ పోలీసులలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు 2లో

## కుసుమ రామయ్య పాఠశాలలో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం

**◆తరగతి గదుల శుభ్రతలో పాల్గొన్న బండి సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 13 :** స్వచ్ఛ పాఠశాల కార్యక్రమంలో భాగంగా బీజేపీ కార్యకర్తలు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,విద్యా కమిటీ నాయకులు మరియు స్థానికులతో కలిసి సిరిసిల్ల పట్టణంలోని కుసుమ రామయ్య పాఠశాలలో తరగతి గదులను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ శుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలన విజయవంతంగా పూర్తైన సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఇది ఒక వినూత్నమైన, ప్రజాహిత కార్యక్రమమని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి లక్ష్యంగా గతంలో "మోదీ గిఫ్ట్" పేరుతో సైకిళ్లను పంపిణీ చేసినట్లు గుర్తుచేశారు.ఈ సంవత్సరం కూడా అదే విధంగా సైకిళ్ల పంపిణీ కొనసాగిస్తామని తెలిపారు.ఈ నెల 21 వరకు పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఎల్లుండి అన్ని పాఠశాలల్లో ర్యాలీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.మోదీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని పేర్కొన్న ఆయన,బాధ్యత గల ప్రజాప్రతినిధులుగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాల్లో 2లో

## ఉప ముఖ్యమంత్రి భట్టికి ఘన స్వాగతం

**-రాయపట్నం వద్ద స్వాగతం పలికిన మంత్రి అడ్లూరి**



**చురకలు విలేకరి, ధర్మపురి,జూన్ 13 :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మంచిర్యాల జిల్లా పర్యటన సందర్భంగా ధర్మపురి మండలం రాయపట్నం వద్ద రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.మంత్రి వెంట పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ,జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్‌తో పాటు ధర్మపురి నియోజకవర్గం లోని కాంగ్రెస్‌పార్టీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయములో బొప్పాపూర్ రైతుల వరద పాశం సమర్పణ




**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట జూన్ 13 :** వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామ రైతులు గంభీరావుపేట మండలంలోని భీముని మల్లారెడ్డిపేట భీమాంజనేయ ఆలయంలో వరద పాశం సమర్పించారు.గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి భర్త శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ కొండాపురం శ్రీనివాస్ రెడ్డి ల ఆధ్వర్యంలో పలువురు గ్రామ రైతులు ప్రజలు ఆలయంలోని పెద్ద రాతి బండ పై నుండి పాశం ను వరద ల ప్రవహించేలా స్వామి వారికి సమర్పించి మొక్కున్నారు.ఈ ఆచారం ప్రతి ఏడాది ఆనవాయితీగా గ్రామ నేతలు ,రైతులు ,ప్రజలు కొనసాగిస్తుండటము విశేషం.

## బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**ఉపాధి పొందే నిరు పేద కుటుంబమని, పూర్తిగా ఇల్లు కాలిపోవడంతో నష్టం వాటిల్లిందని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. బాధిత కుటుంబానికి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా 10 లక్షల రూపాయలు అందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని, ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో నివసించే పరిస్థితి లేదని, ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలన్నారు. అధికారులతో ఫోన్ లో మాట్లాడితే 8 లక్షల నుండి 10 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## కుసుమ రామయ్య పాఠశాలలో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం



**మొదటి పేజీ తరువాయి...**భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పాఠశాల శుభ్రత కార్యక్రమాల్లో భాగంగా మూడు పాఠశాలల్లో స్వయంగా పాల్గొన్నట్లు తెలిపారు. అలాగే "టిఫిన్ బై టాక్" కార్యక్రమాన్ని కూడా నిర్వహించినట్లు చెప్పారు. గతంలో సుమారు 20,000 సైకిళ్లు పంపిణీ చేసినట్లు పేర్కొని, ఈ సంవత్సరం కూడా అదే తరహా కార్యక్రమాలు కొనసాగిస్తామని వెల్లడించారు.

# ప్రైవేట్ బడి వద్దు - ప్రభుత్వ బడి ముద్దు

**-కార్పొరేట్ దోపిడీని అరికట్టాలి**

**-ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ స్టూడెంట్ యూనియన్ సభ్యుల డిమాండ్**



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 13 :** రాబోయే జూన్ 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో, ముధోల్ నియోజకవర్గ వ్యాప్తంగా "ప్రైవేట్ బడి వద్దు -- ప్రభుత్వ బడి ముద్దు" నినాదంతో ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణను ప్రకటిస్తున్నాము.ఈ సందర్భంగా ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ స్టూడెంట్ యూనియన్ నిర్మల్ జిల్లా కార్యదర్శి గడిపాల పరమేష్ మాట్లాడుతూ... సెలవులు ముగిసి బడులు తెరుచుకుంటున్న తరుణంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు అడ్మిషన్లు, బుక్స్, యూనిఫారాల పేరుతో పేద, మధ్యతరగతి తల్లిదండ్రుల రక్తాన్ని పిండుకుంటున్నాయని మండిపడ్డారు. ఎలాంటి ముందస్తు అనుమతులు లేని స్కూళ్లు కూడా ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యా చట్టాలను తుంగలో తొక్కుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాహక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు కేటాయించాల్సిన 25 శాతం ఉచిత సీట్ల ఊసే ఎక్కడా కనిపించడం లేదని ఆయన విమర్శించారు.ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్లు తెరిచి, పేదలకు నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని పరమేష్ డిమాండ్ చేశారు. ముధోల్ నియోజకవర్గ కమిటీ ప్రధాన డిమాండ్లు,ఫీజుల నియంత్రణ, ప్రైవేట్ పాఠశాలల్లో దోపిడీని అరికట్టేందుకు తక్షణమే ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి.ప్రభుత్వ పాఠశాలల బలోపేతం: ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం బోధనతో పాటు మౌలిక సదుపాయాలు (లైబ్రరీ, ల్యాబ్స్, తాగునీరు, నాణ్యమైన భోజనం) యుద్ధప్రాతిపదికన కల్పించాలి.అక్రమ బ్రాంచీల మూసివేత: ఒకే పాఠశాల అనుమతితో నియోజకవర్గ వ్యాప్తంగా ఇష్టారాజ్యంగా నడుపుతున్న అక్రమ ప్రైవేట్ బ్రాంచీలపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి.25% ఉచిత సీట్లు: ప్రైవేట్ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు విద్యాహక్కు చట్టం ప్రకారం 25% సీట్లు ఉచితంగా దక్కేలా పర్యవేక్షించాలి.నూతన విద్యా సంవత్సరం మొదటి రోజు (జూన్ 15) నుంచే ముధోల్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, అలాగే ప్రైవేట్ స్కూళ్లలో అడ్మిషన్ల పేరుతో దోపిడీకి గురైనా విద్యార్థులు, తల్లిదండ్రులు నేరుగా నాయకులను సంప్రదించవచ్చునని పిలుపునిచ్చారు. విద్యార్థుల హక్కుల కోసం, ప్రభుత్వ విద్యారంగ రక్షణ కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుందని పరమేష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎఐపిఎస్ యు ముధోల్ నియోజకవర్గ నాయకులు నితిన్, అఖిలేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి




**మొదటి పేజీ తరువాయి...** సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాల న్నారు.అదేవిధంగా సిసి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.నేరాల నియంత్రణలో విజిబుల్ పోలీసింగ్, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు భద్రత,శాంతిభద్రతల పరిరక్షణలో సమన్వయంతో పని చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ప్రతి కానిస్టేబుల్ తమ పరిధి లోని గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించి, ప్రజలతో మమేకమై శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలను తెలుసుకోవాలని ఆదేశించారు.విధుల్లో ఉన్న సమయంలో తప్పనిసరిగా లాఠీ వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, సీఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్ఐలు మహేష్, రవీందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం కోసమే ప్రజాప్రభుత్వం పనిచేస్తుంది

**మొదటి పేజీ తరువాయి...** రానున్న గోదావరి పుష్కరాల కోసం పుష్కర ఘాట్ల నిర్మాణం, భక్తులకు అవసరమైన వసతుల కోసం రూ వెయ్యి కోట్లు కేటాయించినట్లు చెప్పారు. బాసర పుణ్యక్షేత్రం నుండి భద్రాచలం రూ 802 కోట్ల రూపాయలతో ఆధ్యాత్మిక కారిడార్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. హాస్టల్లో ప్రజా ప్రభుత్వం నడుపుతుందన్నారు. విప్రివేదికగా ముఖ్యమంత్రి గూడెం ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని చెప్పిన 37 రోజుల పనులు చేపట్టడం జరుగుతుందని గుర్తు చేశారు. రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధిలో భాగంగా గూడెం గుట్ట పరిధిలో రూ 74 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు భూమి పూజ చేయడం జరిగిందని చెప్పారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం వినలేని ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అన్ని రంగాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో విద్య, వైద్యం, వ్యవసాయ, ఆధ్యాత్మిక రంగాల అభివృద్ధిలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కృషి అభినందనీయమని కొనియాడారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ దేవాదాయ శాఖ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గోదావరి పుష్కరాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిక్కచ్చిగా పనిచేస్తుందని చెప్పారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు మాట్లాడుతూ గూడెం ఎత్తిపోతల పథకం వల్ల మంచిర్యాల నియోజకవర్గంలో ఏ ఒక్క పంట ఎండిపోలేదని, ప్రకృతితో కలిసి జీవిస్తున్నామని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి కట్టుబడి శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నామన్నారు. అనంతరం పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రూ 9 కోట్ల 70 లక్షల రూపాయల మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామ సంఘ భవనాల నిర్మాణం, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో రూ రెండు కోట్ల 30 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు, రూ 2 కోట్ల నిధులతో మురుగునీటి కాలువ నిర్మాణ పనులు, రూ58 కోట్ల నిధులతో గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల పరిధిలోని ఓడెల, ద్వారక, గ్రామాల సమీపంలో దీపాల ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎడమ వైపున రూ 74 కోట్ల 40 లక్షల అంచనా వ్యయంతో మీ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు , మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్, ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణకు దేవాదాయ శాఖ కమిషనర్ గూడెం సత్యనారాయణ స్వామి చిత్రపటాలను బహూకరించారు.అనంతరం మంచిర్యాలలోని శ్రీ విశ్వనాథ ఆలయంలో అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తరలి వెళ్లారు.

# ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**-మెట్‌పల్లి సిఐ బి సురేష్ బాబు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (13) :** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మెట్ పల్లి సిఐ బి సురేష్‌బాబు అన్నారు.శనివారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల లోని వర్షకోండ గ్రామంలో మార్కెట్ ప్రాంగణంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,మెట్‌పల్లి డిఎస్పి ఏ రాములు సూచనల మేరకు ఇబ్రహింపట్నం ఎస్ఐ నవిన్‌కుమార్ అధ్వర్యంలో గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలు,గంజాయి నిర్మూలన, ట్రాఫిక్ నియమాలు,సామాజిక రుగ్మతలు,మూఢనమ్మకాలు,ఆధునిక చట్టాల పైన అవగాహన సదస్సుని జగిత్యాల జిల్లా పోలీస్ కళాబృందం వారిచే అవగాహన సదస్సుని నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.గ్రామాల్లో మూఢ నమ్మకాలను నమ్మవద్దని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలనకు, బాల కార్మిక వ్యవస్థల నిర్మూలనకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని,వాటిని అతిక్రమించిన వారికిపై చర్యలు ఉంటాయన్నారు.చట్టం దృష్టిలో అందరూ సమానులేనని అన్నారు. అంటరాని తనం నేరమన్నారు.ఈ సందర్భంగా వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమం లో సర్పంచ్ పోనుకంటీ వెంకటి గ్రామస్తులు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్శుద్ధంపై పట్టింపేది...?

**-పట్టించుకోని అధికారులు**



**చురకలు విలేకరి, వెల్గటూర్, జూన్ 13 :** ముక్కోటి దేవతలకన్నా...ముందు పోచమ్మ తల్లి అంటారు అలాంటి పోచమ్మ తల్లి ఆలయం ముందు చెత్తాచెదారం వేస్తే పట్టించుకునే నాధుడే కరువయ్యారు.పోచమ్మ తల్లి ఆలయం ముందు చెత్త ఉంది కాస్త తియ్యండి సారు అని గ్రామసభల్లో మొరపెట్టుకున్న మాకేం పోదులే మా జీతం మాకొచ్చి పని చెయ్యని వాటికి చెక్కులు రాసుకొని దర్జాగా ఉండడమే మా నైజం అనే రీతిలో అధికారులు పని చేస్తున్నట్లు కొట్టచ్చినట్లు కనబడుతోంది..జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని జగిత్యాల రోడ్డును అనుకోని ఉన్న పోచమ్మ తల్లి ఆలయం ముందర కొన్ని నెలలుగా చెత్త ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ్స్ వాపోతున్నారు. గ్రామ పంచాయితీల్లో పాలక వర్గం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నా ఎక్కడి సమస్యలు అక్కడే అన్న చందంగా మారింది.గ్రామంలో గ్రామ పంచాయితీ అధికారులు గానీ పంచాయతీ పాలక వర్గాలు కనీసం కన్నెత్తి చూడకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే నెలకొన్నాయి.పోచమ్మ ఆలయం ముందు చెత్త తొలగించాలని గ్రామ సభలో అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఆలయం ముందు చెత్త వేయడంతో దుర్గంధం వెదజల్లుతున్నాయని ఆలయానికి వచ్చే భక్తులతో పాటు గ్రామస్థులు తెలుపు తున్నారు అసలే వర్షాకాలం ప్రారంభం అయ్యింది దీనికి తోడు దోమల వ్యాప్తి కూడా విపరీతంగా పెరిగే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

# దొంగతనం కేసులో నిందితుడి అరెస్టు

**-వివరాలు వెల్లడించిన సారంగాపూర్ ఎస్ఐ గీతా**



**చురకలు విలేకరి, బీర్పూర్, జూన్ 13 :** సారంగాపూర్ మండలంలోని రామాలయంలో గత నెల 25న 15 తులాల వెండి కిరీటాలు దొంగలించిన దుండగుడిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు సారంగాపూర్ ఎస్ఐ ఐ గీతా తెలిపారు.సారంగాపూర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దొంగతనం కేసును విచారిస్తున్న క్రమం లో సారంగాపూర్‌కు చెందిన తునికి గంగాచారిని అదుపులోకి తీసుకొని విచారించామని, మద్యానికి బానిసై గంగాచారి డబ్బులు లేకపోవడం తో దొంగతనం చేయాలని నిర్ణయించుకొని రామాలయంలో రెండు వెండి కిరీటాలను దొంగలించినట్లు విచారణలో తేలిందన్నారు. దొంగలించిన కిరీటాలను జగిత్యాలకు చెందిన కట్ట లక్ష్మణ చారి వద్ద ముక్కలుగా చేసి వాటిని పూదలే గణేష్ అనే వ్యక్తి వద్ద కరిగించి అందులో నుండి 2 తులాల వెండిని విక్రయించి వచ్చిన డబ్బులతో మద్యం తాగి జల్సాలు చేసుకున్నట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితున్ని శనివారం అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 13 తులాల వెండిని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఆలయాల్లో, ప్రార్థన మందిరాల వద్ద సిసి కెమెరాలను అమర్చుకోవాలని ఎస్ఐ గీతా సూచించారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం





**చురకలు ప్రతినిధి కరీంనగర్, జూన్ 13 :** మంచిర్యాల జిల్లా పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో కరీంనగర్ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొద్దిసేపు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆగారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి జిల్లాలోని తాజా పరిస్థితులు, జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు.జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, ఆర్డీవో షర్మిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## వెల్మకార్పోరేషన్ చైర్మన్ నర్సింగరావును సన్మానించిన జీవన్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం, జూన్ (13) :** తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ ,కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ను శనివారం మొదటిసారి కలిసిన ఇబ్రహింపట్నం మండలం డబ్బా గ్రామ కాంగ్రెస్ యువ నాయకుడు దేశెట్టి జీవన్ జువ్వాడి భవన్‌లో శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమిపూజ



**చురకలు విలేకరి, మల్లాపూర్,జూన్ 13 :** మండలంలోని పలు అభివృద్ధి పనులకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ జువ్వాడి నర్సింగరావు ప్రోసిడింగ్ పత్రాలను అందజేసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భం గా మండలంలోని గుండంపల్లి గ్రామంలో రూ. 10లక్షలతో నూతనంగా నిర్మించే సీసీ రోడ్డుకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అలాగే సిరిపూర్ గ్రామంలో మహిళా సంఘ అభివృద్ధికి రూ.3లక్షల ప్రోసిడింగ్ పత్రాన్ని అందజేశారు. ఆయా కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్లా సోమయ్య, సర్పంచ్ లు పెంట సౌజన్య, శ్రీనివాస్, దప్పుల పద్మ, నర్సయ్య, మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి ఏఎంసి చైర్మన్ పుష్పలత, నర్సయ్య, ఉప సర్పంచ్ సోమా నాగార్జున్ రెడ్డి, నాయకులు నాసం తిరుపతి, ఆయా గ్రామాల సర్పంచ్, లు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి కృష్ణారావుకు స్వాగతం పలికిన కలెక్టర్ భవేశ్ మిశ్రా



**చురకలు ప్రతినిధి,నిర్మల్,జూన్, 13 :** నిర్మల్ జిల్లాలో శనివారం నిర్వహించిన పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అటవీ శాఖ వసతి గృహంలో పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ దేవీదాస్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులు మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో సమావేశమై జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

# వర్షం వచ్చే...పంట సాగు మొదలాయే..!

**-పంటల సాగుకు రైతులు సన్నద్ధం**
**-విత్తనాల,ఎరువుల కోసం రైతులు ఎదురుచూపు**
**-రైతులకు ఇబ్బందులు కల్గకుండా అధికారుల చర్యలు**





**చురకలు విలేకరి, మెట్ పల్లి/ ఇబ్రహీంపట్నం, జూన్ 13 :** మేఘాల మబ్బులతో రుతుపవనాల ప్రభావంతో వర్షాలు మొదలవగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ సాగుకు రైతులు సన్నదం అవుతున్నారు. దానికి సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు నకిలీ విత్తనాలు లేకుండా రైతులకు అవసరం పడే ఎరువులు విత్తనాలు మందులను సిద్ధం చేసేందుకే చర్యలు మొదలు పెట్టారు.

**ఖరీఫ్ సాగుకు సిద్ధం**

మూడు నాలుగు రోజుల నుంచి రుతుపవనాల ప్రభావంతో తేమ పెరగడంతో కురుస్తున్న వర్షాలతో రైతులు ఖరీఫ్ సాగు ప్రారంభించారు. మెట్ పల్లి మండలంలో సుమారు 29వేల ఏకరాలు సాగు జరుగగా ఈ ఖరీఫ్ కు ఎక్కువగా వరి, మొక్కజొన్న పంట సాగు జరుగుతున్నట్లు సమాచారం. దానికి ముందుగా పంట బలానికై పశువుల పెడను చాలుతూ జీలుగు విత్తనాలతో వేస్తూ సాగును ప్రారంభించారు.సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు వినియోగించు కోవాలని సూచిస్తున్నారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని పంటలు ఎంపిక చేసుకొని సాగు చేయాలనీ రైతులకు అవగాహనా కల్పించడానికి ప్లాన్ అమలు చేస్తున్నారు.

**ఖరీఫ్ సాగుకు సన్నద్ధం...!**
**- 24 వేల ఎకరాల్లో పంటల సాగు అంచనా**
**- అందుబాటులో విత్తనాలు ,ఎరువులు**
**- ప్రారంభం కాని యూరియా ఎరువుల యాప్**

ఇబ్రహీంపట్నం మండలంలో ఖరీఫ్ సాగు చేసేందుకు అన్నదాత సిద్ధమవుతున్నాడు ఈ మేరకు తమ వ్యవసాయ క్షేత్రాలు విత్తనం వేసేందుకు కావలసిన వనరులను సిద్ధం చేసుకుంటున్నాడు. తొలకరి వస్తే విత్తనం వేసే పనిలో అన్నదాత బిజీ కానున్నాడు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గోదూర్, తిమ్మపూర్, తిమ్మపూర్ తండ, యామపూర్, వేములకుర్తి, ఫకీర్ కొండాపూర్, బర్దిపూర్, మూలరాంపూర్, ఎర్దండి, కోమటికొండాపూర్, వర్షకొండ, డబ్బ, ఇబ్రహీంపట్నం, అమ్మకపేట్, ఎర్రాపూర్, కేశాపూర్, కొజన్ కొత్తూర్ 17 గ్రామలలో 12400 మంది రైతులు వానాకాలం సీజన్లో 24 వేల ఎకరాలలో వివిధ పంటలు సాగవు తాయని వ్యవసాయశాఖ అధికారులు భావిస్తున్నారు. ఇందులో సుమారు 13 వేల ఎకరాల్లో వరి, 7 వేల ఎకరాల లో మొక్కజొన్న పంట, 500 ఎకరాల్లో సోయాబీన్ ఈ సీజన్లో సాగు చేసేందుకు రైతులు సిద్ధమవు తున్నారు.ఎక్కువగా వరి పంట సాగుకే రైతులు మొగ్గు చూపుతున్నారు.

**విత్తనాలు సిద్ధం...**

మండలం వానాకాలం సీజన్లో సాగు చేసే అన్నిరకాల పంటలకు విత్తనాలు సిద్ధంగా ఉన్నాయి. వరి సాగు కోసం 3250 క్వింటాళ్ల విత్తనాలు, మొక్కజొన్నల పంటల కోసం 500 క్వింటాళ్లు, సోయాబీన్ 200 క్వింటాల విత్తనాలు సిద్ధంగా ఉంచారు.

**అందుబాటులో 570 టన్నుల ఎరువులు...**

మండలంలో వానాకాలం సీజన్కు సంబంధించి రైతులు సాగు చేసే పంటలకు అన్ని రకాల ఎరువులు కలిసి 570 టన్నులు అవసరం కానున్నాయి. అందులో యూరియా 350 టన్నులు, డీఏపీ 40 టన్నులు,కాంప్లెక్స్ ఎరువులు 180 టన్నులతో పాటు ఇంకా పలురకాల ఎరువులు అవసరం కానున్నాయి.సిజన్ కు యురియా 2500 టన్నులు ,కాంప్లెక్స్ ఎరువులు 1200 టన్నులు,డిఏపి 800 టన్నులు అవసరం ఉంది.అయితే ప్రస్తుతం రైతులకు అవసరం మేరం సిద్ధం గా కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయి.

**ఇంకా ప్రారంభం కాని యాప్...**

వానాకాలం సాగుకోసం యూరియా సిద్ధం చేసుకుందామంటే ఇంకా యాప్ ప్రారంభం కాలేదు. యాసంగిలో యూరియా కోసం రైతులు పలు పీఏసీఎస్ కేంద్రాల వద్ద, ఎరువుల దుకాణాల వద్ద బారులు కట్టారు. ఒక ఎకరానికి నాలుగు బస్తాల యూరియా అవసరం కాగా ముందే యూరియా తీసుకోవడంతో రద్దీ తగ్గుతుందని రైతులు భావించారు.కానీ యాప్ ప్రారంభం కపోవడంతో రైతులు యూరియా ను తీసుకోలేకపోతున్నారు.

**ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి..**

**నేమురి సత్యనారాయణ - రైతు ఇబ్రహీంపట్నం..**

వానాకాలం సిజన్ కోసం రైతులకు కావలసిన,మొక్కజోన్న,వరి తదితర విత్తనాలు,యురియా, డిఎపి,కాంప్లెక్స్ ఎరువుల ను అందుబాటులో ఉంచాలి. యురియా యాపు ద్వారా కోనుగోలు చేయటం తీవ్రఇబ్బందిగా ఉంది. వ్యవసాయ శాఖ అదికారులు ప్రత్యన్యాయ మార్గాలు చూసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి.

**రైతులు లైసెన్స్ కలిగిన దుకాణాల్లోనే విత్తనాలు, ఎరువులు తిసుకోవాలి..**

**అకు రాజ్ కుమార్ - మండల వ్యవసాయ శాఖ అదికారి..**



యాపు ద్వారా యురియ తిసుకోవాలి,రెండు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. రైతులు లైసెన్స్ కలిగిన దుకాణాల్లోనే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేయాలి. అనుమతులు లేని దుకాణాల్లో విక్రయిస్తే కొనిమోసపోవద్దు. రైతులు వ్యవసాయ శాఖాధికారుల సూచనలు, సలహాలు పాటించాలి.

**పంటల సాగుపై రైతులకు అవగాహనా...**



**దీపిక, మెట్ పల్లి మండల వ్యవసాయాధికారి...**

2026 ఖరీఫ్ పంట సాగుకు వర్షాలు కురువడంతో రైతులు పంటల సాగుకు అన్ని రకాలుగా సన్నద్దలు ప్రారంభించుకోవడానికి సిద్ధం అవుతున్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరుగులు, విత్తనాలను అందుబాటులో ఉంచడానికి అన్ని సిద్ధం చేసాం.వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా రైతులు అరతడి పంటలు వేసుకోవాలని అవగాహనా కల్పించడం కాకుండా యూరియా యాప్ ద్వారా బుకింగ్ చేయాసుకోవాలని దానికి సంబంధించి అన్ని రకాలుగా రైతులకు అందుబాటు లో సిద్ధం చేసాం.

**ఖరీఫ్ సాగుపై... రైతన్నలు సన్నద్ధం...**

**విత్తనాలు, ఎరువుల కోరత**
**-వరి మొక్కజొన్న పసుపు సోయా పంటలపై భారం**

మల్లాపూర్ మండలంలో ప్రస్తుత వానాకాలం పంటల సాగుపై రైతన్నలు సన్నద్ధమవుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రధానంగా వరి, చెను మొక్కజొన్న, పసుపు, సోయా పంటలు ప్రధానంగా పండిస్తుంటారు.ఈ యేడు వాతావరణ మార్పులు,విత్తనాలు, ఎరువులు ముందస్తు అందుబాటులో ఉంచకపోవడంతో రైతులపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.సీజన్ ప్రారంభమైన ఇప్పటికి ప్రభుత్వం వరి సన్నరకాలు పండించా లంటూ రైతులను వివిధ రకాల వంగడాలను ప్రవేశపెట్టడంతో సాగుకు రైతులు సుముఖత చూపడం లేదు.

**యూరియా యాప్ తో రైతుల తంటాలు...**

పంటల సాగు యూరియా కోసం రైతులకు ప్రభుత్వం ప్రవేశపెట్టి యాప్ విధానంతో ఇప్పటికి యూరియా అప్ ఓపెన్ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు సంవృద్ధిగా కురవక పోవడంతో రైతులు తంటాలు పడుతున్న పరిస్థితి నెలకొంది.వానా కాలం సాగుకు సన్నద్ధమవుతున్న రైతులకు యూరియా విత్తనాలను ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా మండలంలో ప్యాక్స్ సొసైటీలున్నప్పటికి కొన్ని సొసైటీలో ఒక యూరియా బస్తా, డిఏపి లేకపోవడం గమనార్హం.



## నృసింహుడిని దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావు



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 13 :** ప్రముఖ పుణ్యక్షేత్రం, జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారిని శనివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావు దర్శించుకున్నారు.స్వామివారి దర్శనార్థం ఆలయానికి చేరుకున్న కమిషనర్ కు దేవస్థానం అధికారులు సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ముందుగా ప్రధానాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హన్మంతరావు అన్ని అనుబంధ ఆలయాలలోని స్వామివారలను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేషవస్త్రం,ప్రసాదం, స్వామివారి చిత్రపటాన్ని కమిషనర్ కు అందించి సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసచార్యులు,రమణయ్య,అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బోరు ప్రొసిడింగ్ల అందచేత



**చురకలు విలేకరి,ఇబ్రహీంపట్నం,జూన్ (13) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మపూర్ గ్రామానికీ శనివారం కోరుట్ల నియోజికవర్గ ఇంచార్జి,వెల్లకార్పోరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు రెండు బోరుల ఎర్పాటు కోసం ప్రొసిడింగ్ పత్రాలు అందచేశారు.గంగపుత్ర సంఘం, వైకుంఠ దామం వద్ద రెండు బోరులను వేయనున్నట్లు సర్పంచ్ బస శ్రావణ్ తెలిపారు ఈకార్యక్రమంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ చిట్యాల భుమరెడ్డి,వైస్ చైర్మన్ కాటిపెల్లి రాజరెడ్డి, కోశాధికారి బోడ రమేష్ ,ఎల్లశివకుమార్,చిట్యాల రాజేందర్, దుబాక సాగర్ ,చిట్యాల అనిల్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి టివి ఫుటేజ అందించి న్యాయం చేయాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 13 :** జగిత్యాల జిల్లా బుగ్గారం పోలీస్ స్టేషన్లో 2022 మే1న తనపై దాడి జరిగి నమోదైన కేసులో పోలీస్ అధికారులు సిసి టివి పుటేజ అందించి తనకు న్యాయం చేయాలని కోరుతూ శనివారం చుక్క గంగారెడ్డి బుగ్గారం ఎస్ఐకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 మే 1న తనపై పోలీస్ స్టేషన్ ఆవరణలో దాడి జరిగిందని, ఈ దాడికి సంబంధించిన దృశ్యాలు పోలీస్ స్టేషన్ ఆవరణలోని సిసి కెమెరాల్లో రికార్డు అయ్యాయని, అప్పటి నుండి సిసి టివి పుటేజిని అందించాలని పలుమార్లు పోలీస్ అధికారులను కోరిన రికార్డును తనకు అందించడం లేదని, దీంతో తాను తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ను ఆశ్రయించానని, 2026 మే 16న జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో జరిగిన కేసుల విచారణలో సమాచార చీఫ్ కమిషనర్ డా.జి.చంద్రశేఖర్ ఫిర్యాదుదారుడు చుక్క గంగా రెడ్డి అడిగిన సిసి పుటేజి రికార్డును అందించాలని బుగ్గారం ఎస్ఐ జి.సతీష్కు ఆదేశించారని తెలిపారు. మే 19న ఎస్ఐ సతీష్ పోలీస్ స్టేషన్లో సిసి పుటేజి రికార్డులు అందుబాటులో లేవని తెలుపుతూ రిజిస్టర్ పోస్టు ద్వారా సమాచారం అందించారని తెలిపారు. సమాచార చీఫ్ కమిషన్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఉద్దేశ్య పూర్వకంగానే తనకు సిసి పుటేజి రికార్డులను అందించడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించిన తనపై జరిగిన దాడి సిసి పుటేజిని అందించాలని కోరారు.

# అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

**-రచ్చపల్లి మాజీ సర్పంచ్ జనగామ నర్సింగరావును హెచ్చరించిన కనవేన శ్రీనివాస్ యాదవ్**




**చురకలు ప్రతినిధి,మంథని, జూన్ 13 :** తనపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని రచ్చపల్లి మాజీ సర్పంచ్ జనగామ నర్సింగరావును మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు.శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ జనగామ నర్సింగరావు తనపై తప్పుడు ఆరోపణలు చేశాడని విమర్శించారు.తాను గతంలో పాలు అమ్మిన మాట నిజమేనని ఆ తర్వాత ఎల్ఐసి ఏజెంట్‌గా మారి ఎక్కువ పాలసీలు చేసి ఇప్పుడు సంవత్సరానికి దాదాపు 12 లక్షలకు పైగా కమిషన్ రూపంలో తీసుకుంటున్నానని,తర్వాత వ్యాపారాలు నిర్వహిస్తూ ఎక్కువ మొత్తంలో సంపాదిస్తున్నానని అంతేకానీ పైరవిలు చేసి కమిషన్లతో కక్కుర్తి పడటం లేదన్నారు.తాను సంపాదించిన మొత్తం నుండే భూములు పొలాలు కొనడం జరుగుతుందన్నారు.మరి నీవు ఎలాంటి వ్యవసాయాలు,వ్యాపారాలు చేయడం లేదు కధ మరి నువ్వు మంథనిలో కరీంనగర్‌లో హైదరాబాదు లో భూములు కొని ఇండ్లు ఎలా కడుతున్నావు..ఏ బ్రోకరిజం చేస్తున్నావో సమాధానం చెప్పాలన్నారు. నేను సంపాదించిన ప్రతి దానికి ఆధారాలు ఉన్నాయని కావాలంటే నా అకౌంట్ నెంబర్లను సైతం అందజేస్తానన్నారు. మా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కరెంటు వాడుకోవడం లేదా అని ప్రశ్నించావని నేను ఇప్పటివరకు ఉచిత కరెంటు వాడుకోవడం లేదని దానికి సంబంధించిన రుజువులను చూపిస్తున్నానన్నారు. ఇన్ని రోజులు నీకు కండ్లు కనబడవు అనే విషయం అందరికీ తెలుసుసని ఇప్పుడు చెవులు కూడా వినబడడం లేదనే విషయం మాకు అర్థమయిందన్నారు.ఎందుకంటే అప్పటి ముత్తారం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఇంట్లో మీ నాయకుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గంజాయి ప్యాకెట్లు పెట్టమని చెప్పడం నిజం కాదా అని ప్రశ్నించారు.ఇప్పుడు కాదు ఎప్పటికీ నేను మీ నాయకుని గంజాయి బాబు అనే పిలుస్తానని పేర్కొన్నారు.నీవు కాంగ్రెస్ పార్టీలో ఉండి మీ సారు అప్పుడు ఎమ్మెల్యేగా ఉండి కూడా నీవు మా నాయకుడు పుట్ట మధు దగ్గరికి వచ్చి పనులు చేయించుకుంది నిజం కాదా అని ప్రశ్నించి రుజువులు చూపించారు.నీవు మంత్రి శ్రీధర్ బాబు శ్రీను బాబుల మెప్పుకోసం నన్ను విమర్శించడం మానుకోవాలని హెచ్చరించాడు. జనగామ నర్సింగరావు ఊరికి మంచి చేసే నాయకుడు అయితే ప్రజలు ఆదరించే వారని కానీ మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో నీవు ఎంత ఖర్చు పెట్టినా మీ నాయకుడు ఎంత పంపిన నిన్ను ప్రజలు తిరస్కరించడం నిజం కాదా అన్నారు. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకుని బాధ్యతగా వ్యవహరించమని సూచించారు.ఈ పాత్రికేయుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, సర్పంచ్ కరెంగుల సుధాకర్,నాయకులు కనవేన కొమురయ్య,జంజర్ల శేఖర్ మంథని లక్ష్మణ్,పుప్పాల తిరుపతి,వేల్పుల గట్టయ్య, కాయితి సమ్మయ్య,గుర్రం సదానందం,పోలు కనకరాజు,ఆసిఫ్ ఖాన్,ఇర్ఫాన్,పిల్లి సత్తయ్య, వాంకుడోతు తిరుపతి,శ్రీకాంత్ పాల్గొన్నారు.

# 'ఇస్రో'ను సందర్శించిన ఖని విద్యార్థి రిశ్విక్

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 13 :** అంతర్జాతీయ ఆధ్యాత్మిక సంస్థ ఇస్కాన్ నిర్వహించిన ప్రపంచ స్థాయి 'భగవద్గీత వాల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్'లో విశేష ప్రతిభ కనబరిచిన స్థానిక తిలక్ నగర్ కు చెందిన రాకం శ్వేత-కిరణ్ దంపతుల కుమారుడు, స్థానిక కృష్ణవేణి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రిశ్విక్ ఇస్రో సందర్శనకు ఎంపికై శుక్రవారం కర్ణాటక బెంగళూరులోని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)ను సందర్శించాడు. ఈ సందర్భంగా శేషాద్రిపురంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో




నిర్వహించిన నేషనల్ టాపర్స్ అవార్డ్ సెరెమనీలో తన తల్లిదండ్రులు, తమ్ముడు అయాన్ష్ తో కలిసి పాల్గొన్న రిశ్విక్ ను కార్యక్రమ ముఖ్య అతిథి, ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ నేషనల్ టాపర్ మెడల్ తో పాటు మెమెంటోను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా రిశ్విక్ మాట్లాడుతూ తనను ఇస్రో సందర్శనకు ఎంపిక చేసిన ఇస్కాన్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపాడు. ఇస్రోలో శాస్త్రవేత్తలు అంతరిక్ష పరిశోధనలు, రాకెట్ ప్రయోగాలు, ఉపగ్రహాల నిర్మాణం తదితర అంశాలపై విలువైన సమాచారాన్ని అందించారని పేర్కొన్నాడు. ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ సోమనాథ్‌ను ప్రత్యక్షంగా కలుసు కోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపాడు. ఇస్రో సందర్శనకు తనను ప్రోత్సహించిన కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మంజులా శ్రీనివాస్ రెడ్డి, క్యాంపస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తన తల్లిదండ్రులకు రిశ్విక్ కృతజ్ఞతలు తెలిపాడు.

## చిక్కాల అశ్విన్‌రావు చిత్రపటానికి కేటీఆర్ నివాళి

**-చిక్కాల రామారావు కుటుంబానికి పరామర్శ**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 13 :** రాజన్న సిరిసిల్ల జిల్లా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు కుమారుడు కీర్తిశేషులు చిక్కాల అశ్విన్ రావు ఇటీవల అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు సిరిసిల్లలోని చిక్కాల రామారావు నివాసానికి వెళ్లి అశ్విన్ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కేటీఆర్.. అశ్విన్ రావు అకాల మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి ఓదార్చారు. ఈ దుఃఖ సమయంలో భగవంతుడు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.అశ్విన్ రావు సేవలను, సౌమ్య స్వభావాన్ని స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కేటీఆర్ నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి బండి సంజయ్‌ని కలిసిన మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 13 :** స్వచ్ఛా పాఠశాల కార్యక్రమం లో పాల్గొనడానికి సిరిసిల్ల పట్టణానికి శనివారం వచ్చిన సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయం మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్‌ను మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు లోక్ అదాలత్ మెంబర్ డాక్టర్ చింతోజూ భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**-గ్రామానికి మరిన్ని నిధులు తెప్పిస్తా**

**-కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్**

**చురకలు ప్రతినిధి, కమాన్‌పూర్ ,జూన్ 13 :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో కమాన్ పూర్ గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. ఆయన చురకలు ప్రతినిధి తో మాట్లాడారు.

**చురకలు ప్రతినిధి** ప్రజలు మిమ్ములను నమ్మి ఓటు వేశారు మీ అభివృద్ధి పనులు ఏమిటి.




**రంగు సత్యనారాయణ గౌడ్:** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి సహాయ సహకారాలతో కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలో 10 సంవత్సరాల పాటు పెండింగ్లో ఉన్న పనులన్నీ చేస్తాను.

**చురకలు ప్రతినిధి** కమాన్ పూర్ గ్రామంలోని ఇస్లాం నగర్ లో రోడ్లు త్రాగునీటి సౌకర్యం సరిగ్గా లేదు మీ వివరణ ఏంటిది.

**సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ :** గత పాలకులు చాలావరకు మిషన్ భగీరథ పేరుతో రోడ్లు పైపులైన్లు ధ్వంసం చేయడం జరిగింది. దీంతో చాలావరకు రోడ్లు అద్వాన స్థితిలో ఉన్నాయి వాటికి పూర్తిస్థాయిలో మంత్రి శ్రీధర్ బాబు మరియు అధికారుల సహాయ సహకారాలతో యధావిధిగా రోడ్లను వేయడం జరుగుతుంది.

**చురకలు ప్రతినిధి** ముఖ్యంగా కమాన్ పూర్ లో ప్రతి శుక్రవారం జరిగే అంగడి బజార్ ఇరుకుగా ఉంది దానికి ఏమైనా పరిష్కారం చూపుతారా.

**రంగు సత్యనారాయణ గౌడ్ సర్పంచ్** శుక్రవారం అంగడిని మా యొక్క పాలకవర్గం తో చర్చించి శ్రీ ఆది వరహస్వామి ఆలయ రోడ్డుకి ఇరువైపులా పెట్టేందుకు ఏర్పాటు చేస్తున్నాం.

**చురకలు ప్రతినిధి** ఇటీవల మీరు కమాన్ పూర్ సర్పంచిగా గెలిచిన ఐదు నెలల్లో చేసిన పనులు ఏంటి. ..?

**సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్** గోకుల్ నగర్, ఇస్లాం నగర్, కేశవ నగర్, ఇందిరానగర్, హనుమాన్ నగర్, పాత ఎస్సీ కాలనీ, బాపూజీ నగర్ , రాంనగర్‌లో చాలా రోజులుగా త్రాగునీటి ఇబ్బందులు ఉండేవి వాటికి నూతన పైప్ లైన్ వేసి పరిష్కారం చేయడం జరిగింది.వీటితో పాటు మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో 10 లక్షల రూపాయల వ్యయంతో అంగడి బజార్ రోడ్డు తహసిల్ కార్యాలయం వరకు సిసి రోడ్డు వేయడం జరిగింది. అలాగే ఇటీవలే మంత్రి శ్రీధర్ బాబు 43 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. దీనికిగాను20 లక్షలతో వై వైకుంఠ రథం, 13 లక్షలు చిల్డ్రన్ పార్క్,10 లక్షల రూపాయలతో బస్సు షెల్టర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వీటితోపాటు మరో 15 లక్షలు ఇటీవలే మంజూరయ్యాయి అవసరం ఉన్నచోట వాటిని రోడ్లు వేయడం జరుగుతుంది.అలాగే ఎక్స్ రోడ్ పైన 10 లక్షల వ్యయంతో మరొక బస్ షెల్టర్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.

**చురకలు ప్రతినిధి** పిల్లి పల్లెకు వెళ్లే రహదారిలో మరియు చాలా చోట్ల రాత్రివేళ చీకటిగా ఉంటుంది.

**సర్పంచ్ రంగు సత్యనారాయణ** గ్రామంలో ప్రతి వాడన వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఏదైనా సమస్యలున్నచో నేరుగా తమకు తెలియజేయాలి అన్నారు.

**చురకలు ప్రతినిధి** గ్రామానికి ఇందిరమ్మ గృహాలు ఎన్ని మంజూరు అయ్యాయి.

సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ కమాన్ పూర్ గ్రామపంచాయతీకి 53 ఇందిరమ్మ గృహాలు మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయడం జరిగింది. అవి ప్రారంభ దశలో ఉన్నాయి.నన్ను నమ్ముకొని గెలిపించిన ప్రజల ఆశలను అడియాశలు చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తాను అని రంగు సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు.ప్రజలు ఏ సమస్య అయినా నేరుగా వచ్చి సమస్య తెలపాలని కోరారు. దానికి పరిష్కార మార్గం చూపుతానని పేర్కొన్నారు.ఏ సమస్య అయినా ప్రజల కోసం స్పందిస్తానని తెలియజేశారు.

# డిజిటల్ పద్ధతిలోనే బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు

### -మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 13 :** బీ ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలోనే జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు తెలిపారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసి ఏరియాలో నిర్వహించిన బీ ఆర్ ఎస్ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యకర్తల సభ్యత్వ నమోదు ,శిక్షణా తరగతుల కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా పాల్గొని మాట్లాడారు.డిజిటల్ సభ్యత్వ నమోదు వల్ల కార్యకర్త పూర్తి వివరాలు అతి సులభంగా తెలుసుకునే వీలుంటుందని తెలిపారు.సభ్యత్వ నమోదు కోసం ప్రత్యేకంగా ఒక యాప్ రూపొందించడం జరిగిందని చెప్పారు. ఈ యాప్‌లో జిల్లా,నియోజకవర్గ,




మండల స్థాయి కార్యకర్తల వివరాలతో పాటు బ్లడ్ గ్రూప్, పూర్తి చిరునామా కూడా నమోదు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో పుస్తకాల రూపంలో సభ్యత్వ నమోదు జరిగినప్పటికీ తప్పుడు నివేదికలు అందిన నేపథ్యంలో అధినేత కేసిఆర్,ఉద్యమకారులందర్నీ ఒకే తాటి మీదికి తీసుకువచ్చేందుకు ఈ పద్ధతికి శ్రీకారం చుట్టారని తెలిపారు. నాయకులందరూ కలిసికట్టుగా ఉండి భారీ ఎత్తులో క్రియాశీలక సభ్యత్వాన్ని నమోదు చేయాలని కోరారు.పార్టీ క్రియాశీల సభ్యులకు ఇన్సూరెన్స్ సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి బీఆర్ఎస్ పార్టీ అభ్యున్నతికి పాటు పడాలని సూచించారు.పార్టీ నుండి పదవుల కోసం బయటకు వెళ్లిన నాయకులు,కార్యకర్తల వల్ల తాను ఎంతో ఇబ్బంది పడ్డానని, భవిష్యత్తులో పార్టీని కష్టకాలంలో పట్టుకొని ఉన్న కార్యకర్తలు,నాయకులను తాను మరచిపోనని చెప్పారు.ఇతర పార్టీలో నుండి వచ్చే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ బీ ఆర్ ఎస్ పార్టీ లోకి తీసుకునే ప్రసక్తే లేదని స్పష్టంగా చెప్పారు.కష్టకాలంలో పార్టీకి వెన్నుగా నిలిచిన ప్రతి ఒక్కరిని తన కడుపులో పెట్టి దాచుకుంటానని అన్నారు.రెట్టింపు ఉత్సాహంతో కార్యకర్తలు,నాయకులు పనిచేసే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు పాటుపడాలన్నారు.ఈ సమావేశంలో టీబీ జీకేఎస్ నాయకులు మిరియాల రాజిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ టి. సత్యనారాయణ తో పాటు నియోజకవర్గంలోని మాజీ జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, పలువురు కౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎస్ఐఆర్ ప్రక్రియపై బిఎల్ఏ-2లకు

# ట్రైనింగ్ వర్క్ షాప్ సక్సెస్ చేయాలి

### -ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపు

**కరీంనగర్ జూన్ 13 :** ఈనెల జూన్ 14ఆదివారం రోజున సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నగరంలోని గోదాంగడ్డ ఎస్.బి.ఎస్ ఫంక్షన్ హాల్ లో ఎంఐఎం పార్టీ అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఎంఐఎం కరీంనగర్ నగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న,బిఎల్ ఏ-2 ట్రైనింగ్ వర్క్ షాప్‌ను విజయవంతం చేయాలని, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపు నిచ్చారు.ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్



ఓవైసీ ఆదేశాల మేరకు, ఎంఐఎం ఎస్ ఐఆర్ ప్రోగ్రాం స్టేట్ హెడ్ సయ్యద్ ముష్తాఖ్ అహ్మద్ సలహాలు సూచనలతో శనివారం నగరంలోని గోదాంగడ్డ ఎస్బిఎస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మీడియా మీట్‌లో గులాం అహ్మద్ మాట్లాడారు.కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 390బూత్ లకు గానూ 780 మంది బిఎల్ ఏ 2లతో పాటు,ఎంఐఎం కార్పొరేటర్లు, నాయకులు,కార్యకర్తలు 300మందికి, సుశిక్షితులైన మాస్టర్ ట్రైనర్లతో పాటు, ఈ ట్రైనింగ్ వర్క్ షాప్ కు హైదరాబాద్ నుంచి గెస్ట్ స్పీకర్‌గా ఎస్ క్యూ మసూద్ (సెక్రటరీ ఆసిమ్ హైదరాబాద్) హాజరవుతున్నట్లు చెప్పారు.గత వారం 15 రోజులుగా ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఎస్ఐఆర్ ఆవశ్యకతపై నగరంలోని దాదాపు అన్ని డివిజన్లలో డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాల ను, ర్యాలీ ద్వారా,పాదయాత్రలను నిర్వహించామన్నారు.కుల, మతాలక తీతంగా ప్రజలందరూ ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను చేయించుకోవాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే కరీంనగర్ ఎంఐఎం కార్యాలయం దారుస్సలాంలో సలహాలు, సూచనలు, సహాయాన్ని అందించడానికి ఎంఐఎం పార్టీ వాలంటీర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటు మ్యాపింగ్ చేయించు కోకుంటే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, ఒకవేళ ఓటు హక్కు కోల్పోతే భారత పౌరసత్వం రద్దు అవ్వడంతో పాటు,బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ అవుతాయని,తమ తమ పేర్లపై ఉన్న ఆస్తులకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు రద్దు అవుతాయని, ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమం లో ఎంఐఎం జాయింట్ సెక్రటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, కోకార్పొరేటర్ సయ్యద్ ఇబ్రహీం బియబాని, కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్లు లింగపల్లి శ్రీనివాస్, అరిఫ్ అహ్మద్, అహ్మద్ మొహియుద్దీన్, వాజిద్ అలీఖాన్, ఖాజా మజారోద్దిన్, అబ్దుల్ గఫ్ఫార్, అక్బర్ అలీ, అన్నేమల్ల సురేశ్, నాయకులు తాజుద్దీన్, ఎంఏ సలీం, అబ్దుల్లా ఖాన్, సాజిద్,ఫసియుద్దీన్ ఖాలీద్, ఇంతి యాజ్ మిర్జా,మిర్జా పాషా పాల్గొన్నారు.

# మంథని టాస్క్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో రన్‌వే మీట్-అప్ విజయవంతం

**చురకలు ప్రతినిధి, మంథని, జూన్ 13 :** తెలంగాణలో యువతకు అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించాలనే లక్ష్యంతో టాస్క్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, మంథని ఆధ్వర్యంలో "రన్‌వే మీట్-అప్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై యువతకు కృత్రిమ మేధస్సు (ఏఐ) సృజనాత్మక సాంకేతిక రంగాలలో ఉన్న అపార అవకాశాలను వివరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మస్కుల సాయేందర్ రెడ్డి , 4వ వార్డు కౌన్సిలర్ స్రవంతి రమేష్ ప్రత్యేక అతిథులుగా పాల్గొని యువత ఆధునిక



సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని భవిష్యత్తులో విజయవంతమైన కెరీర్‌ను నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రన్‌వే కమ్యూనిటీ బిల్డర్ అరవింద్ పాల్గొని రన్‌వే ప్లాట్‌ఫామ్ ద్వారా వీడియో క్రియేషన్, జనరేటివ్ ఏఐ, డిజిటల్ కంటెంట్ తయారీ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రన్‌వే టూల్స్‌ను ఉపయోగించి తక్కువ సమయంలో అధిక నాణ్యత కలిగిన కంటెంట్‌ను ఎలా రూపొందించవచ్చో ప్రత్యక్షంగా ప్రదర్శించారు. టాస్క్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హెడ్ పనకంటి రాకేష్ మాట్లాడుతూ మంథని ప్రాంత యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్య శిక్షణను అందించేందుకు టాస్క్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. గ్రాఫిక్ డిజైన్, మోషన్ గ్రాఫిక్స్, వీడియో ఎడిటింగ్, రోటో ఉ పెయింట్, డేటా సెంటర్ టెక్నాలజీస్ వంటి కోర్సులు ఇప్పటికే విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ, ఏవీజిసి, ఎక్స్ ఆర్ ఇతర అభివృద్ధి చెందుతున్న రంగాలలో మరిన్ని శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, శిక్షణార్థులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని రన్‌వే ఏఐ టెక్నాలజీలపై ఆసక్తి కనబరిచారు.

## బుగ్గలో గాలి వాన బీభత్సం

### -విరిగిపడ్డ భారీ వృక్షాలు,పురాతన కోనేరు ధ్వంసం, నేల కూలిన విద్యుత్ స్తంభాలు



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 13 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం వద్ద గాలివాన బీభత్సం సృష్టించింది.ఇటీవల వీచిన భారీ గాలి వానకు తీవ్రంగా నష్టం జరిగింది. దేవస్థానం ఆవరణలోని భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో మూడు రోజులుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. గాలివానకు వృక్షాలు కూలి పడడంతో పురాతనమైన కోనేరు ధ్వంసమైంది. ఆలయ శిఖర గోపురం పడిపోయింది. ఎక్కడ లేని విధంగా కేవలం దేవస్థానం పరిసరాల్లోనే వృక్షాలపై భారీ పిడుగులు పడడం,బీభత్సమైన గాలి వీయడం తో పరిసరాలు చిన్నాభిన్నమయ్యాయి. శివాలయం చుట్టూ జరిగిన ఈ విపత్కర పరిస్థితిని చూసి భక్తులు ఆందోళన చెందుతున్నారు.

## రోడ్డుకు అడ్డుగా పడి ఉన్న చెట్లను తొలిగించిన అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 13 :** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో నిన్న రాత్రి ఉరుములు మెరుపులు, వడ గాలుల తో కురిసిన భారీ వర్షానికి రోడ్డుకు అడ్డంగా, ప్రమాదకరంగా ప్రయాణికులకు అసౌకర్యంగా చెట్లు విరిగిపడ్డాయి. అటు వైపు వెళ్తున్న స్థానిక గర్జనపల్లి అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ గారు ప్రత్యేక చొరవ తీసుకోని రోడ్డుకు అడ్డుగా ప్రమాదకరంగా పడి ఉన్న చెట్లను వెంటనే తొలిగించాడు. ప్రశాంత్ ను పలువురు ప్రశంసించారు.



## బెల్లంపల్లిలో క్రికెట్ అభివృద్ధికి పాటుపడతా : ఎమ్మెల్యే వినోద్



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల,జూన్ 13 :** బెల్లంపల్లి ప్రాంతంలో క్రికెట్ అభివృద్ధికి పాటుపడతానని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు.స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంతంలో శ్రీ మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ నిర్మించిన మూడవ క్రికెట్ పిచ్‌ని శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే వినోద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ క్రికెట్ అభివృద్ధికి కృషి చేస్తున్నదని తాము కూడా ఇందులో పాలు పంచుకుంటామని అన్నారు.అకాడమీకి కావాల్సిన సహాయ సహకారాలను అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఎస్. జి. ఎఫ్ జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ ఎస్.జి.ఎఫ్ ఆధ్వర్యంలో జరిగే అండర్ 14, అండర్ 17 క్రికెట్ పోటీలను ఈసారి బెల్లంపల్లిలో నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి రమేష్,కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు నాతరి స్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్,బెల్లంపల్లి ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రాజేష్,న్యాయవాది నల్లుల సంగీత,అకాడమీ నిర్వాహకులు అల్లం వెంకటేశ్వర్లు,జాడి శేఖర్,గౌతమ్,మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# హుజురాబాద్ గడ్డ.. కాంగ్రెస్ అడ్డా

**-నాడు ఎమ్మెల్సీ, విప్ గా ఏం చేసావ్?**
**-ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని ప్రశ్నించిన ప్రణవ్**
**-రాజీనామా చేసి మళ్లీ గెలుస్తావా?**
**-ప్రొసీడింగ్స్ ఇచ్చిన నిధులు ఎందుకు ఇవ్వలేదు?**
**కాంగ్రెస్ పార్టీ నేత వొడితల ప్రణవ్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 13 :** హుజురాబాద్ నియోజక వర్గంలో ఉప ఎన్నికల తర్వాత హుజురాబాద్ అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం రూపాయి కూడా ఇవ్వలేదని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఎప్పుడు వివాదాలే తప్ప అభివృద్ధి గురించి ఏనాడు మాట్లాడలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ పట్టణంలో ప్రతాప సాయి గార్డెన్ లో సర్ పై బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన సదస్సు జరిగింది. దీనికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధ్యక్షత వహించగా.. కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం, సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ సర్ పై జాగ్రత్తగా ఉండాలని, ఓటర్ల జాబితా నుండి పేర్లను తొలగించే క్రమంలో జాగ్రత్తగా గమనించాలని కోరారు. హుజురాబాద్ ఇకపై కాంగ్రెస్ అడ్డా అని, హుజురాబాద్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగిరిందని, సర్పంచుల స్థానంలో మొదటి స్థానం, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముందు స్థానంలో ఉన్నామని, ఇకపై ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని, వడ్ల, మక్కల కొనుగోలుపై అబద్ధాలు చెప్పారని జమ్మికుంట మార్కెట్ లో సుమారు లక్ష క్వింటాళ్ల పై చిలుకు మక్కలు కొనుగోలు చేశామని అన్నారు. కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా తెచ్చిన నిధులు చేసిన చేసిన పనులు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఉప ఎన్నికల తర్వాత పనులన్నీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేశామని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నీళ్లు మాయం, నిధులు మాయం, అప్పుల కుప్పగా చేశారని 2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రైతు సంక్షేమం, అభివృద్ధికి కృషి చేశామని అన్నారు. ఉనికి కాపాడుకోవడం కోసమే కాంగ్రెస్పై విమర్శలు చేస్తున్నారు తప్ప ప్రజల్లో ప్రజాబలం బిఆర్ఎస్ కి లేదని అన్నారు. రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. రాజకీయాల కోసమే దళిత సోదరులను వాడుకున్నారని గత ప్రభుత్వం 2 ఏళ్లు అధికారంలో ఉన్నా ఎందుకు పూర్తి స్థాయిలో దళిత బంధు నిధులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డిని ప్రజలు తిరస్కరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, వైస్ చైర్ పర్సన్ అంజలి, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మెన్‌లు, డైరెక్టర్లు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నాడు ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వలేదు? : కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**

బిఆర్ఎస్ ప్రభుత్వంలో హరీష్ రావు ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో హుజురాబాద్ కు ఎందుకు ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వలేదని కాంగ్రెస్ నేత వొడితల ప్రశ్నించారు. ఉప ఎన్నికల సమయంలో స్వయంగా హరీష్ రావు ఇచ్చిన ప్రొసీడింగ్స్ రద్దు చేశారని, ఆనాడు పదేళ్లు అధికారంలో ఉండి చేయలేదు కానీ.. ఇప్పుడు గెలిపిస్తే చేస్తామని ప్రజలను మభ్యపెట్టే మాటలు మానుకోవాలని సూచించారు. కౌశిక్ రెడ్డి మాయలో పడి హరీష్ రావు కూడా అబద్ధాలు మాట్లాడారని, హుజురాబాద్ ప్రజలు చైతన్యవంతులనీ అన్ని గమనిస్తున్నారని అన్నారు.

# కలెక్టరేట్‌ను అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయండి

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**
**-పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంతో కలిసి నూతన కలెక్టరేట్ భవనం పరిశీలన**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, జూన్ 13 :** కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవనాన్ని అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో శనివారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంతో కలిసి నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రధాన గేటు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్, రోడ్లు-భవనాల శాఖ అధికారులకు, కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందే అన్ని అభివృద్ధి, మౌలిక సదుపాయాల పనులు పూర్తవ్వాలని స్పష్టం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని హెలిప్యాడ్ నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు ఉండే రోడ్డు మార్గాన్ని పరిశీలించి, రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, ప్రోటోకాల్ ఏర్పాట్లు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ ఈఈ నరసింహాచారి, కరీంనగర్ టౌన్ ఏసిపి వెంకటస్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అసత్య, ద్వేషపూరిత పోస్టులు చేసిన వ్యక్తి అరెస్ట్

**-నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 13 :** నిర్మల్ పట్టణానికి చెందిన అంబేకార్ వర ప్రసాద్ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా వేదికల ద్వారా కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ పథకాలపై అసత్య, ద్వేషపూరిత, రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేస్తూ వైరల్ చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. పిర్యాదుదారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా, నిందితుడు వివిధ రాజకీయ వర్గాల మధ్య విద్వేషాలు, శత్రుత్వాలు పెరిగేలా, ప్రజల్లో అపోహలు సృష్టించేలా, ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేసినట్లు నిర్ధారణ అయింది. దీంతో నిందితుడిని అరెస్ట్ చేసి, నేరానికి ఉపయోగించిన మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని, అనంతరం రిమాండ్‌కు తరలించడమైనది. ఈ సందర్భంగా కేసు ఛేదనలో కృషి చేసిన నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, టౌన్ ఇన్‌స్పెక్టర్ బి.సమ్మయ్యను జిల్లా ఎస్పీ.జానకి షర్మిల అభినందించారు.

## పోగొట్టుకున్న బ్యాగ్ అప్పగింత



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల,జూన్ 13 :** వరంగల్ రాఘవపురం కు చెందిన మాదాసి సోలయ్య అనే వ్యక్తి శుక్రవారం దస్నాపూర్ ఎక్స్ప్రెస్ లో బెల్లంపల్లి లోని ఒక చర్చికి వచ్చాడు. ట్రైన్ దిగి ఆటోలో ఎక్కి వెళ్తుండగా తన బ్యాగును మరిచిపోయారు. శనివారం సీసీ కెమెరా ద్వారా గుర్తించి బెల్లంపల్లి టూ టౌన్ కానిస్టేబుల్ ఆ బ్యాగును సోలయ్య కు అందజేశారు. బ్యాగులో బ్యాంకు పాస్ పుస్తకం, పింఛన్ పుస్తకం, పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, రూ 2 వేల నగదు ఉన్నాయి. బ్యాగును అప్పగించిన కానిస్టేబుల్ బి. గంగాధర్‌ను పలువురు అభినందించారు.

## ఆలయ అభివృద్ధికి సహకరిస్తా

**-ఆర్జి శ్రీ జి ఎం మధుసూదన్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 13 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివార స్వామి ఆలయ అభివృద్ధికి తమ వంతుగా సింగరేణి సంస్థపరంగా పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తారని ఆర్జీ3 జీఎం సుంకర మధుసూదన్ తెలిపారు. ఆలయ అభివృద్ధి కొరకు మంత్రి శ్రీధర్ బాబును కోరేగా ఆయన ఆర్ జి త్రీ జిఎం కు కలవాల్సిందిగా దామోదర్ కు తెలిపారు. దీంతోజిఎం కు ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ ఈవో కొసనకాంతరెడ్డి ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి పనుల కొరకై ఆర్ జి త్రీ జి యం కు వినతి పత్రాన్ని అందజేశారు. భక్తుల సౌకర్యం షెడ్డు నిర్మించాలని, ప్రాంగణం ముందుగా భూమిని చదును చేసేందుకు సహకరించాలని అలాగే ఆలయ ప్రాంగణంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు. వారి వెంట డైరెక్టర్లు తీగల రాజయ్య , బూస శ్రీనివాస్, బొజ్జ సతీష్ కొంతం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఏఆర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్,ఆర్ఐ కార్యాలయాలను తనిఖీ చేసిన సీపీ



**చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్, జూన్ 13 :** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శనివారం జిల్లా ఏఆర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌తో పాటు రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ల కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లోని వివిధ విభాగాలను సందర్శించిన సీపీ, రికార్డుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. హెడ్ క్వార్టర్స్‌లోని సిబ్బంది నామినల్ రోల్స్ ను పరిశీలించిన సీపీ, ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బంది వివరాలపై ఆరా తీశారు. అనంతరం సిబ్బంది ఆడిట్, వివిధ విభాగాలకు విధులను కేటాయించే ప్రక్రియపై అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ప్రతి ఒక్కరికీ సమానంగా, పారదర్శకంగా విధులు కేటాయించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ: "పోలీస్ శాఖలో అంతర్గత పరిపాలన, రికార్డుల నిర్వహణ అత్యంత కీలకం. సిబ్బంది హాజరు, విధుల కేటాయింపుల్లో ఎలాంటి వ్యత్యాసాలు ఉండకూడదు. ప్రతీ రికార్డును ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ పక్కాగా నిర్వహించాలి. విధుల్లో జవాబుదారీతనం లోపిస్తే కఠిన చర్యలు తప్పవు."సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూనే, శాంతిభద్రతల పరిరక్షణలో ఏఆర్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు. కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న పరిపాలనా పరమైన ఫైళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు రజినీకాంత్, జానిమియా, కిరణ్ కుమార్, ఆర్ఎస్ఐలు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 13 :** ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు.ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యం లో ఈ నెల 26న నిర్వహించనున్న "యాంటీ డ్రగ్ 3కే రన్" కరపత్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ యువతను లక్ష్యంగా చేసుకుని సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదక ద్రవ్యాల వ్యసనం దేశ భవిష్యత్తుకు తీవ్రమైన ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.డ్రగ్స్ దుర్వినియోగం పై ప్రజల్లో,ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు ఐఎంఏ జగిత్యాల చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు.సమాజంలో ఆరోగ్య కరమైన జీవన విధానాలను ప్రోత్స హించేందుకు వైద్యులు ముందుకు రావడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. రన్ స్ట్రాంగ్ - లివ్ ఫ్రీ, సే నోటు డ్రగ్స్ అనే నినాదంతో నిర్వహించనున్న ఈ 3కే రన్ పాత బస్టాండ్ దగ్గర లోని శ్రీ వివేకానంద మినీ స్టేడియం నుండి ఐఎంఏ భవన్ వరకు జరగనుందని తెలిపారు. విద్యార్థులు, యువత, వైద్యులు, ప్రజాప్రతినిధులు మరియు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశాన్ని సమాజానికి చాటాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.యువతను వ్యస నాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం ఈ అవగాహన పరుగు నిర్వహిస్తు న్నామని పేర్కొన్నారు.మాదకద్రవ్యాల నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని,యువత ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం డ్రగ్స్కు దూరంగా ఉండాలన్నారు. ఈ యాంటీ డ్రగ్ 3కే రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి, కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, డాక్టర్ వడ్లూరి శ్రవణ్ కుమార్, డాక్టర్ బండెల విజయ్, డాక్టర్ ఇనుగురతి రాజశేఖర్ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలి







**చురకలు విలేకరి,జగిత్యాల,జూన్ 13 :** ఓసిల న్యాయమైన డిమాండ్ల సాధనకోసం,ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పటిష్టంగా అమలు చేయడానికిగాను జాతీయ స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలనీ ఓసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాళ్లు అయిల్నేని స్వప్న రావు,వంచ లక్ష్మీరెడ్డి, నాగిశెట్టి అపర్ణలు డిమాండ్ చేశారు. శనివారం స్వప్న రావు,లక్ష్మి రెడ్డి, అపర్ణలు జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఓసిల స్థితి గతులను అధ్యయనం చేసి జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు.అగ్రవర్ణాల్లోని ఆర్థికంగా వెనుక బడి ఉన్నప్పటికీ రిజర్వేషన్లు లేని కారణంగా అటు సంక్షేమ పథకాల ఫలాలు, ఇటు రాజకీయ పదవులు పొందలేక పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగ బద్దంగా ఏర్పడ్డ 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పై రాజకీయ పబ్బం కోసం కొందరు ప్రజలను మభ్యపెడుతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జనరల్ స్థానాల్లో కూడా ఓసి లకు రాజకీయ పార్టీలు అవకాశం ఇవ్వక పోవడం వల్ల రాజకీయంగానూ వెనుక బడి పోతున్నారని వారు ఆవేధన వ్యక్తం చేశారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పటిష్టంగా అమలు చేసేందుకు ఓసి జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలని ఓసిల న్యాయమైన డిమాండ్ల సాధించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేదుకు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని స్వప్న రావు,లక్ష్మి రెడ్డి,అపర్ణలు తెలిపారు.

# దేశ ప్రగతికి బాటలు వేసిన మోదీ పాలన

**-స్వచ్ఛ పాఠశాల కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి**

**-పరిశుభ్రత అనేది ఇల్లు, పాఠశాల నుండే ప్రారంభం కావాలి**

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 13 :** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిచిందని, పేదరికం నిర్మూలన, డిజిటల్ విప్లవం, మౌలిక వసతుల కల్పనలో అద్భుత ప్రగతి సాధించిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా 12 సంవత్సరాల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు మేరకు శనివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్ర మంలో భాగంగా శ్రమదానం చేశారు. పాఠశాలలో పెరిగిపోయిన చెత్తా చెదరాన్ని తొలగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తర్వాత ప్రధాన మంత్రి మోదీ మొట్టమొదటిగా చేపట్టిన స్వచ్ఛ భారత్ అభియాన్ ఒక ప్రజా ఉద్యమం గా మారిందన్నారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ వ్యాప్తంగా స్వచ్ఛ పాఠశాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు.పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,గాంధీజీ కలలుగన్న స్వచ్ఛ భారతాన్ని మోదీ నిజం చేస్తున్నారని అన్నారు.స్వచ్ఛత ఇల్లు, పాఠశాల నుంచే ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని,ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు,విద్యార్థుల ఆరోగ్యానికి కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటు వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.పదో తరగతి విద్యార్థులందరికీ సైకిల్ పంపిణీతో పాటు పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నా రని, ప్రభుత్వ పాఠశాలను ఉన్నతంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో దిశా నిర్దేశం చేశారని,పాఠశాలలో టిఫిన్ బైటక్‌లు, స్వచ్ఛతా కార్యక్రమాలు, విద్యార్థులను చేర్పించే కార్యక్రమాలు జరుగుతు న్నాయని తెలిపారు.త్వరలోనే ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులందరికీ ఒకేసారి సైకిళ్ల పంపిణీ చేయడానికి బండి సంజయ్ నిర్ణయించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు,జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు,పట్టణ కౌన్సిలర్ పంజాల మనోజ్, కొలుగూరి సుమలత,పదారి సుమన్, సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ సబ్బని రమేష్,సీనియర్ నాయకులు యాంసాని శశిధర్,నరాల రాజశేఖర్, తిప్పపతిని రాజు,అంకటి వాసు,యాళ్ల సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వనాథ ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 13 :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని విశ్వనాథ ఆలయ అభివృద్ధి పనులకు శనివారం సాయంత్రం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంచిర్యాల, రామగుండం ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ , మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ అన్వేష్ , మేయర్ ధరణి మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య లతో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లాంఛనంగా శంకుస్థాపన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం రూ 2 వేల 216 నిధులతో పనులు చేపడుతుందని తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాల కోసం రూ వెయ్యి కోట్ల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. రూ 3 కోట్ల పుష్కరాల అంచనా నిధులతో ఆలయ కుల నిర్మాణ పన్నుతో పాటు ఇతర అభివృద్ధి పనులకు, నగర పాలక సంస్థ పరిధిలో రూ కోటి 40 లక్షలతో డివిజనల్ కార్యాలయాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల జిల్లా ఎస్పీ పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ఫైర్



**చురకలు ప్రతినిధి,సిరిసిల్ల జూన్ 13 :** మన భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దిగ్విజయంగా 12 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా గౌరవ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గారి పిలుపుమేరకు కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని సిరిసిల్ల పట్టణంలోని కుసుమ రామయ్య ప్రభుత్వ పాఠశాలలో "మన బడి -- మన బాధ్యత" స్వచ్ఛా పాఠశాల కార్యక్రమంలో భాగంగా శనివారం ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం వద్ద రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతె కనబడలేదు.ఈ సందర్భంగా సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్‌కు మొక్కను అందజేసి స్వాగతం పలికడానికి వచ్చిన సందర్భంగా ఎస్పీ ఎందుకు రాలేదని డిఎస్పీ నాగేంద్ర చారి తో బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ మీ ఎస్పీ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అని అనుకుంటుండా అని బండి సంజయ్ కుమార్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటే ఎస్పీగారికి అంత ప్రేమ ఎందుకని డిఎస్పీ నాగేంద్ర చారిని బండి సంజయ్ అడిగారు. కావాలంటే బిఆర్ఎస్ పార్టీలో చేరుమని మీ ఎస్పికి చెప్పుమని డిఎస్పి నాగేంద్ర చారితో బండి సంజయ్ ఫైర్ కావడం సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా చర్చా జరుగుతుంది.ఇటీవల సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమము చేపట్టగా దాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గోపి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ శ్రేణులు ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే బిజెపి పార్టీకి చెందిన కొందరు నాయకులను సిరిసిల్ల పట్టణ సిఐ స్టేషన్‌కు తరలించి గుంజీలు తీయించినట్లు కేంద్రహోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమారు దృష్టికి బిజెపి పార్టీ నాయకులు తీసుకపోయారు.